సీఎం జగన్‌తోనే పథకాల అమలు సాధ్యం

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

కాళ్ల: సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందంజలో ఉన్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తెలిపారు. మంగళవారం మండలంలోని దొడ్డనపూడిలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సింహరాజు గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిజిటల్ బోర్డును ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రతిపక్షాల అబద్ధపు హామీలను నమ్మకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్సార్ సీపీని మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో టీడీపీ నాయకులు కంచాలు ఇచ్చి ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. సంక్షేమం కావాలో.. కంచాలు కావాలో నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలని హితవు పలికారు. గ్రామంలో గడిచిన నాలుగున్నరేళ్లలో రూ.20 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. ఇదే విషయాన్ని వలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు గుండా సాయి, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, ఎంపీటీసీ జగన్, కొల్లి రామకృష్ణ, దేవి వరప్రసాద్, పల్లికొండ నవీన్, కొల్లి సూర్య సుబ్బారాయుడు, పెనుమత్స రంగరాజు, పార్టీ నాయకులు, వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు, మహిళలు పాల్గొన్నారు.

హామీల అమలు సీఎం జగన్‌కే సాధ్యం

ఉండి: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రజలు కోరుకుంటున్నారని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి అన్నారు. మంగళవారం మండలంలోని చిలుకూరు, వెలివర్రు సచివాలయ పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఎగుర వేశారు. ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేనన్ని సంక్షేమ పథకాలు, ఆర్థిక సహకారాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందించి చరిత్ర సృష్టించారని అన్నారు. అర్హత గల ప్రతి కుటుంబానికి రూ.3 నుంచి రూ.7 లక్షలు ఈ నాలుగున్నరేళ్లల్లో పంపిణీ చేశారన్నారు. రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు జగనన్న అందించిన సంక్షేమ పథకాలతో సంతోషంగా జీవిస్తున్నారన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్, చెప్పిన తేదీకే రైతు భరోసా, అమ్మఒడి, సున్నావడ్డీ, చేయూత, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల లబ్ధి చేకూర్చి ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందినవారేనని అన్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా ఒక నిర్ణయానికి వచ్చారని, రాష్ట్రం పాడిపంటలు, పారిశ్రామిక అభివృద్ధిలో ముందుకు సాగాలంటే మళ్లీ రాష్ట్రానికి జగనే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో వెలివర్రు సర్పంచ్ పెన్మత్స అంజనీ దేవి, ముదునూరి కొండరాజు, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, కళ్ళేపల్లి సతీష్‌రాజు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ కో ఆప్షన్ సభ్యుడు ఈది ఎడ్వర్డ్ జాన్సన్, గలావిల్లి ధనుంజయ, చిలుకూరు ఉప సర్పంచ్ రుద్రరాజు పరమేశ్వరరాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు రుద్రరాజు లక్ష్మీ వెంకట సత్యనారాయణరాజు, కొత్తపల్లి సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

భీమవరం(ప్రకాశం చౌక్): జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, పార్టీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య అన్నారు. పట్టణంలోని 3వ వార్డులో ఇన్‌ఛార్జి మాదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వార్డులో ర్యాలీ చేపట్టి లబ్ధిదారులతో పార్టీ నాయకులు మాట్లాడారు. అనంతరం జరిగిన సభలో ఉమాబాల, భోగయ్య మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కరోనా సమయంలో కూడా పేదలకు సంక్షేమ పథకాలను అందించిన ముఖ్యమంత్రిగా దేశంలోనే ప్రథమ స్థానంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. కార్యక్రమంలో ఎఎస్ రాజు, నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్యప్రకాష్, గంటా సుందర్‌కుమార్, కరీముల్లా బాషా, రేవూరి గోగురాజు, పాలివేలి మంగ, కానబోయిన వెంకటరమణ, వేండ్ర విజయదుర్గ, మద్దుల కరుణాకర్, పెన్నాడ శ్రీను, బొత్స ధర్మ, ఇంటి సత్యనారాయణ, బుద్ధరాజు రామకృష్ణ వర్మ, పి.సూరిబాబు, పి.అరుణ కుమారి, మోటుపల్లి విశ్వేశ్వరరావు, శివగణేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధే సీఎం జగన్ లక్ష్యం

ఆకివీడు: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పరిపాలన కొనసాగిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) అన్నారు. మండలంలోని చిన మిల్లిపాడులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. సచివాలయ ఆవరణలో గ్రామంలో జరిగిన అభివృద్ధి వివరాలను తెలిపే డిజిటల్ బోర్డును, పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యండగండి శ్రీను మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రూ.20 కోట్ల నుంచి రూ.50 కోట్ల వరకు అభివృద్ధి పనులను నాలుగున్నరేళ్లలో చేపట్టారని తెలిపారు. త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి జరగలేదని తప్పుడు ప్రచారం చేస్తున్న టీడీపీ, జనసేనకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. ఎంపీపీ కఠారి జయలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో మండల పరిషత్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. సర్పంచ్ గురుదాసు సీత మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులు 3 కిలో మీటర్లు వెళ్లి చదువుకోవాల్సి వస్తోందని, పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు అన్యం కృష్ణ, వైస్ ఎంపీపీ కిల్లి రామకృష్ణ, ఎంపీటీసీ బొడ్డుపల్లి రోహిణి, జేసీఎస్ కన్వీనర్ పుప్పాల పండు, గురుదాసు బాలాజీ, లైటింగ్ పండు, రామ తులసి, మాజీ సర్పంచ్ గురువెల్లి రఘుప్రసాద్, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ తంగి పుష్కరరావు, పాత ఏసురాజు, కాలి డేవిడ్ రాజు, ఇందుకూరి నారాయణరాజు, చిట్టిబాబు, బలే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు పాఠశాలల్లో నాణ్యమైన విద్య

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక సర్కారు పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం బేతపూడి గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యర్యాన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ నరసింహరాజు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు సర్కారు పాఠశాలలను అభివృద్ధి చేయకుండా ప్రైవేట్ స్కూళ్లకు రెడ్ కార్పెట్ పరిచారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేయడమే కాక, విద్యార్థులకు ఏకరూప దుస్తువులు, షూస్, ఉచిత పుస్తకాలు, ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన బోధన అందిస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలు ఆర్థికాభివృద్ధి సాధించాలంటే మళ్లీ సీఎం జగనే ముఖ్యమంత్రి కావాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేపట్టిన అభివృద్ధిపై మాట్లాడారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ కొట్టి కుటుంబరావు, అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పర్తి సత్యనారాయణ, గ్రామ పెద్దలు కుర్రేళ్ల నాగేశ్వరరావు, కడియం వెంకటేశ్వరరావు, సమతం ఉమామహేశ్వరరావు, బుంగా ప్రహ్లాదుడు, గుడివాడ నాగభూషణం, కురెళ్ల వెంకట సుబ్బారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మరలా సీఎం జగనే

పాలకోడేరు: ప్రజల అవసరాలు తెలిసినవాడే నిజమైన పాలకుడని, అలాంటి పాలకుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పాలకోడేరు ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా గొరగనమూడిలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ పంపి ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి అవసరం అన్నారు. అందుకే రాబోయే ఎన్నికల్లో మరలా జగనన్ననే గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. తొలుత సచివాలయం వద్ద సంక్షేమ, అభివృద్ధి పనులను తెలిపే బోర్డును ఆవిష్కరించి, పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గొట్టుముక్కల శివాజీ రాజు, సీహెచ్ పాపారావు, పంపన రామకృష్ణ, విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, బొక్కా రాంబాబు, గెడ్డం జోషి, కటిక సాయి, దిడ్ల రవి మన్నె మహంకాళి, శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉండి: చిలుకూరులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ కనకదుర్గ



కాళ్ల: దొడ్డనపూడిలో ప్రజలకు వైఎస్సార్ సీపీ, టీడీపీ పాలనకు మధ్య తేడాను వివరిస్తున్న పీవీఎల్ నర్సింహరాజు

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి

వీరవాసరం: బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగ మల్లేశ్వరరావు తెలిపారు. 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమంలో భాగంగా ఆయన మత్స్యపురి పాలెంలో మాట్లాడారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్ననే సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే 'వై ఏపీ నీడ్స్ జగన్' అని అన్నారు. మత్స్యపురి పాలెం సచివాలయ పరిధిలో సుమారు రూ.35 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగినట్లు తెలిపారు. సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కురెళ్ల వెంకట పద్మావతి, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, పార్టీ మండల కన్వీనర్ కదలి ధర్మారావు, గొలగాని సత్యనారాయణ, పాలపర్తి తాతారావు, వీరవల్లి శ్రీనివాస్, చికిలే మంగతాయారు పాల్గొన్నారు.



వీరవాసరం: మత్స్యపురి పాలెంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి



భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం 3వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



ఆకివీడు: మండలంలోని చినమిల్లిపాడులో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ వెంకట్రాజు



భీమవరం అర్బన్: బేతపూడిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న పేరిచర్ల విజయ నరసింహరాజు



పాలకోడేరు: గొరగనమూడిలో జరిగిన సభలో మాట్లాడుతున్న ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు

క్లుప్తంగా

మండలి చైర్మన్ మోషేన్‌రాజు పుట్టినరోజు వేడుకలు



మోషేన్‌రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం: శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు పుట్టినరోజు వేడుకలు మంగళవారం భీమవరంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మోషేన్‌రాజుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిద జాన్సన్, పలువురు నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

భీమవరం ఉప కారాగారాన్ని తనిఖీ చేసిన జడ్జి

భీమవరం: భీమవరం ప్రత్యేక ఉప కారాగారాన్ని మంగళవారం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.సురేష్‌బాబు తనిఖీ చేశారు. కారాగారంలోని వంటశాల, ఖైదీలకు అందిస్తున్న ఆహార పదార్థాలు, జైలు ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. జైలు ఆవరణలో మురుగునీటి గుంతలు లేకుండా చూడాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ముద్దాయిలు నియోగించుకోవాలన్నారు. ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్‌పై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్.సుధీర్, జైలు విజిటింగ్ లాయర్ బి.లోకేశ్వరరావు, కారాగారం పర్యవేక్షణాధికారి డి.వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉండిలో గడప గడపకు మన ప్రభుత్వం

ఉండి: నియోజకవర్గ కేంద్రం ఉండి - 4వ సచివాలయం పరిధిలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యాన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. మండలంలోని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలన్నారు.

ఆరేడు, కలిగొట్లలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

ఉండి మండలంలోని ఆరేడు, కలిగొట్లలో బుధవారం ఉదయం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. మండలంలోని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

సౌత్ జోన్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

భీమవరం: ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ పోటీలకు భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు 9 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణ రాజు తెలిపారు. మంగళవారం కళాశాలలో క్రీడాకారులను సెక్రటరీ, కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ అభినందించినట్లు చెప్పారు. ఫిజికల్ డైరెక్టర్ సీహెచ్ హరిమోహన్ మాట్లాడుతూ జేఎన్‌టీయూకే తరపున జాతీయ స్థాయిలో వివిధ యూనివర్శిటీల మధ్య జరిగే పోటీలకు గానూ బ్యాడ్మింటన్ విభాగంలో పి.రక్షిత, తేజస్వి, వాలీబాల్ విభాగంలో కె.వికాస్ బాబు, జె.మానస, హ్యాండ్‌బాల్ విభాగంలో బి.చైతన్యలహరి, ఆర్.అఖిల శ్రీవల్లి, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ నెట్‌బాల్ పోటీలకు పి.రిషిక విజయ సాహితీ వర్మ, షేక్ నిషా, జి.శ్రీనివాసరావు ఎంపికైనట్లు తెలిపారు. కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్లు జి.సారిక, అవినాష్ పాల్గొన్నారు.

ఆదిత్య విద్యార్థికి స్వర్ణ పతకం

అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ బాలుర అండర్-17 చాంపియన్‌షిప్, నేషనల్ సెలక్షన్స్‌లో భీమవరం ఆదిత్య స్కూల్ విద్యార్థి కేహెచ్‌బీఎస్ సుభాష్ గోల్డ్ మెడల్ సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణంరాజు చెప్పారు. శ్రీకాకుళం జిల్లా పార్వతీపురంలో జరిగిన పోటీల్లో తమ విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించడమే గాక డిసెంబర్ 15, 16 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగే నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థి సుభాష్, కోచ్ సుభానీలను అభినందించారు. ప్రిన్సిపాల్ టి.శ్రీనివాస్, బి.యుగసుధ, కేవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు విష్ణు విద్యార్థి

కేరళ రాష్ట్రం కొట్టాయంలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో డిసెంబర్ 26వ తేదీ నుంచి 5 రోజుల పాటు జరిగే సౌత్‌జోన్ హ్యాండ్‌బాల్ పోటీలకు భీమవరం విష్ణు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి ఎస్.నూకరాజు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు చెప్పారు. విద్యార్థిని మంగళవారం ప్రిన్సిపాల్ దశిక సూర్యనారాయణ, వైఎస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ అభినందించారు. ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన హ్యాండ్‌బాల్ సెలక్షన్స్‌లో నూకరాజు ఎంపికయ్యాడన్నారు.

ఎమ్మెల్యే గ్రంధికి కృతజ్ఞతలు

భీమవరం: దళితులకు శ్మశాన వాటికలు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం దళిత ఐక్య వేదిక ఆధ్వర్యాన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని కొన్ని గ్రామాల్లో దళితులకు శ్మశాన వాటికలు లేకపోవడాన్ని సీఎం జగన్ గుర్తించారని ఎమ్మెల్యే తెలిపారు. గంటా సుందర్‌కుమార్, కందికట్ల ఎడ్వర్డ్ పాల్గొన్నారు.

అప్రోచ్‌ల నిర్మాణానికి డిజైన్ల ఖరారు

భీమవరం(ప్రకాశం చౌక్): తీర ప్రాంత గ్రామాల ప్రజల కల నెరవేరనుంది. యనమదుర్రు డ్రెయిన్‌పై నిరుపయోగంగా ఉన్న వంతెనలకు అప్రోచ్(రిటైనింగ్ వాల్స్, జంక్షన్ పాయింట్స్, సర్వీసు రోడ్లు) నిర్మాణానికి సంబంధించి తాజాగా డిజైన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. కాగా ఇప్పటికే అప్రోచ్‌ల నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కృషితో ప్రభుత్వం రూ.36 కోట్ల నిధులను మంజూరు చేసింది. దీంతో త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టడానికి అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. 2004 నుంచి 2009 వరకు తొలిసారిగా ఎమ్మెల్యేగా పనిచేసిన గ్రంధి శ్రీనివాస్ నాడు తీర ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని డెల్టా ఆధునికీకరణలో భాగంగా నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో యనమదుర్రు డ్రెయిన్‌పై భీమవరం చేపల మార్కెట్ వద్ద, గొల్లవానితిప్ప వద్ద, తోకతిప్ప వద్ద మూడు వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చిన పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ ఈ వంతెనలకు అప్రోచ్ రోడ్లను నిర్మించలేకపోయారు. గత ప్రభుత్వం అసలు ఈ వంతెనలను పట్టించుకోలేదు. దాంతో వంతెనలు నిరుపయోగంగా మారాయి.



భీమవరంలో యనమదుర్రు డ్రెయిన్‌పై అప్రోచ్ రోడ్డు నిర్మించనున్న వంతెనల్లో ఒకటి

నిధులకు ఎమ్మెల్యే గ్రంధి కృషి

2019లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఈ వంతెనలకు అప్రోచ్‌ల నిర్మాణానికి చొరవ తీసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సమస్యను వివరించి మొదటిలో రూ.15.30 కోట్ల నిధులు మంజూరు చేయించారు. అప్పటి డిజైన్లను పరిశీలించి, శాశ్వత ప్రాతిపదికన అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి సిద్ధమవుతున్న తరుణంలో డిజైన్లను మార్చి అప్రోచ్ రోడ్లు నిర్మిస్తే ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ భావించారు. దాంతో కొత్త డిజైన్లతో అప్రోచ్‌లు నిర్మించాలని మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కొత్త డిజైన్లతో అప్రోచ్‌లు నిర్మించడానికి రూ.36 కోట్ల నిధులు అవసరమని సీఎం జగన్‌కు వివరించగా వెంటనే రూ.36 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. నాడు ఈ వంతెనలను మంజూరు చేయించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తిరిగి నేడు ఆయన చేతుల మీదేగానే వంతెనలు పూర్తి కానుండటం విశేషం.

డిజైన్లను ఖరారు చేసిన ప్రభుత్వం

యనమదుర్రు డ్రెయిన్‌పై మూడు వంతెనలకు సంబంధించి అప్రోచ్‌ల కోసం ఆర్ అండ్ బీ అధికారులు పరిశీలించి పంపిన డిజైన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. డిజైన్లు ఖారారు కావడంతో వంతెనలకు సంబంధించి పనులకు త్వరలోనే ప్రభుత్వం టెండర్లు పిలిచి వేగంగా అప్రోచ్‌ల నిర్మాణం చేపట్టనుంది.

సీఎం జగన్ సహకారం మరువలేనిది

యనమదుర్రు డ్రెయిన్‌పై మూడు వంతెనలకు అప్రోచ్‌ల నిర్మాణానికి పలు మార్లు నిధులు మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారం మరువలేనిది. కొత్త డిజైన్లను ప్రభుత్వం ఖారారు చేయడం, ఇప్పటికే రూ.36 కోట్ల నిధులను కూడా మంజూరు చేయడంతో వంతెనల అప్రోచ్‌ల నిర్మాణం సులభతరం అయింది. వేగంగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి అప్రోచ్ పనులు చేపడతాం. అప్రోచ్‌ల నిర్మాణంలో వంతెల వద్ద ఉన్న ఆలయాలకు ఇబ్బంది లేకుండా నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకున్నాం. ఈ మూడు వంతెనలు వినియోగంలోకి వస్తే భీమవరం పట్టణంలో ట్రాఫిక్ సమస్య కూడా తగ్గుతుంది. తీర ప్రాంతాల నుంచి పలు రకాల ఉత్పత్తుల రవాణా కూడా సులభంగా జరుగుతుంది.

– గ్రంధి శ్రీనివాస్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే

తీర ప్రాంత గ్రామాలను కలుపుతూ..

తీర ప్రాంత గ్రామాలను కలుపుతూ ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ఈ వంతెనలు ఉంటాయి. అలాంటి వంతెనలకు అప్రోచ్ రోడ్లను నిర్మించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తీర ప్రాంత గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం: వచ్చేనెల 8వ తేదీన భీమవరంలో జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో పార్టీ పట్టణ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న విద్యా దీవెన నిధులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభలో బటన్ నొక్కి విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారన్నారు. రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనలో భాగంగా నూతన పశ్చిమగోదావరి జిల్లా విద్యా కేంద్రంగా భీమవరం పట్టణాన్ని ఎంపిక చేయడం, డిసెంబర్ 8న విద్యార్థులకు విద్యా దీవెన పథకంలో నిధులు విడుదల చేయడం గొప్ప కార్యక్రమన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేడిది జాన్సన్, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, నాయకులు పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

ఉండి: మండలానికి చెందిన బాలికను ప్రేమ పేరుతో మోసగించిన ఆర్తమూరు గ్రామానికి చెందిన కాయల రాహుల్‌పై పోక్సో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలికను మోసగించి గర్భవతిని చేయడంతో ఆమె తండ్రి మంగళవారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాహుల్‌పై అత్యాచారం, పోక్సో చట్టం కింద ఏఎస్సై దె.సూర్యనారాయణ కేసు నమోదు చేశారు. కేసు వివరాలు తెలుసుకున్న జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ దిశా డీఎస్పీ ఎస్.మురళీకృష్ణను దర్యాప్తు అధికారిగా నియమించినట్లు పోలీసులు తెలిపారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆకివీడు: ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారం గ్రామంలోని 220 కేవీ సబ్ స్టేషన్‌లో 160 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున ఈనెల 29, 30 తేదీల్లో ఉండి, ఆకివీడు, కాళ్ల మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సబ్ స్టేషన్‌లో ఇప్పటి వరకూ 100 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఉండేదని, దాని స్థానంలో 160 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

ఆకివీడు: రాష్ట్రం సుభిక్షంగా ఉందంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన వల్లేనని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలోని అయిభీమవరం సచివాలయ పరిధి మందపాడు గ్రామంలో రెండో రోజు మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. ఇంటింటికీ వెళ్లిన పీవీఎల్‌కు పలు చోట్ల ప్రజలు బ్రహ్మరథం పట్టి హారతులు ఇచ్చారు. సంక్షేమ పథకాలు తమకు క్రమం తప్పకుండా అందుతున్నాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో అక్కడక్కడా వీధి రోడ్లు, సీసీ డ్రెయిన్లు నిర్మించాలని మహిళలు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. వీటిపై నర్సింహరాజు మాట్లాడుతూ గ్రామంలోని పేదలకు ఇళ్ల స్థల పట్టాలు ఇచ్చి, స్థలం పూడిక పనులు చేపట్టినట్లు తెలిపారు. లబ్ధిదారులు వెంటనే ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో పింఛన్ల కోసం వృద్ధులు పడుగాపులు పడాల్సి వచ్చేదన్నారు. ప్రజల కోసం పనిచేసే జగన్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కఠారి జయలక్ష్మి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మాజీ ఎంపీపీ గొట్టుముక్కల బాబ్జిరాజు, ఎంపీటీసీ అంగడాళ్ల సూర్య భవాని, బుజ్జి, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు గాలి సామ్రాజ్యం, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాల మేరకే పాలన



ఆకివీడు మండలం మందపాడులో వృద్ధురాలికి సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పీవీఎల్ నర్సింహరాజు

పాలకోడేరు: ప్రజా అవసరాల మేరకు పాలనకు సాగించడం జగనన్న ప్రభుత్వ లక్ష్యమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింది మంజూరైన రూ.20 లక్షలతో గొరగనమూడి గ్రామంలోని పెద్దపేట, చిన్న పేట, పాలెంలో నిర్మించిన మూడు సీసీ డ్రెయిన్లను మంగళవారం ఆయన ప్రారంభించారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి నిరోధకులకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు సర్పంచ్ గొట్టుముక్కల శివాజీ రాజు, చెల్లబోయిన పాపారావు, గుండు నాగేశ్వరరావు, దిడ్ల రవి, పంపన రామకృష్ణ మన్నే మహంకాళి, కటిక సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.